01ATP25FF_01ATP25FF.qxd 25-01-2023 PM 11:12 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 26 జనవరి 2023 పేజీలు : 04

తోటివారికి సేవ చేయడంలోనే ఆనందం దొరుకుతుంది

- అల్ట్రా మారథాన్ ముగింపు సభలో సిస్టర్ అన్నెఫెర్రర్
- ఘన స్వాగతం పలికిన ప్రజలు

బత్తలపల్లిలో మారథాన్ రన్‌లో పాల్గొన్న స్పానిష్ బృందం, సమావేశంలో మాట్లాడుతున్న సిస్టర్ అన్నెఫెర్రర్, మాంచుఫెర్రర్

బత్తలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త

తోటి వారికి సేవచేయడంలో మిగిలే ఆనందం చెప్పలేనిదని, దానికి అందరూ ముందుకు రావాలని ఆర్డీటి అసోషియేట్ డైరక్టర్ సిస్టర్ అన్నెఫెర్రర్ అన్నారు. బధవారం అంతర్జాతీయ రిలే అల్ట్రా మారథాన్ రన్ ముగింపు కార్యక్రమం బత్తలపల్లిలోని ఆర్డీటి ప్రాంగణంలో నిర్వహించారు. ఆర్డీటి చైర్మన్ తిప్పేస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా సిస్టర్ అన్నెఫెర్రర్‌తో పాటు ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ మాంచోఫెర్రర్, మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్, మారథాన్ రన్ ఫౌండర్ హువాన్ మాన్వెల్, లూయిస్ మారియాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ జిల్లాలో స్థాపించి 50 వసంతాలు పూర్తిచేసుకుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా నిలదొక్కుకుని సంతోషంగా వుండాలన్నదే సంస్థ లక్ష్యమ న్నారు. అల్ట్రామారథాన్ రన్‌ను జిల్లాలో చేపడుతున్న హువాన్ మాన్యువల్‌ను అభినందించాల్సి ందేనన్నారు. వచ్చే మారథాన్ రన్‌ను ఎలా నిర్వర్తించాలన్నది ఆలోచిస్తున్నామన్నారు. కోవిడ్ తరువాత అందరూ సంతోషమేనని, భవిష్యత్తులో ముందుకు పోవడానికి ఆశ ఈ మారథాన్ కలగజేస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. మారథాన్ రన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయులేనన్నారు. ఎవరికో ఒకరికి సాయం చేసేలా మనం వుండాలన్నారు. హువాన్ మాన్యువల్ మాట్లాడుతూ వారం రోజులుగా ఈ ఈవెంట్‌ను కష్టపడి చేపట్టిన వారందరికి ధన్యవాదములు తెలిపారు. తనతో పాటు రన్‌లో పాల్గొన్న వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. తొమ్మిదవ మారథాన్‌లో అందరం కలుసుకుందామన్నారు. లూయిస్ మారియా మాట్లాడుతూ గ్రామాలలో తాము కలుసుకున్న వారు చెప్పిన విషయాలు ఎమోషన్‌ను కలిగించాయన్నారు. ఈ మారథాన్ వలన పలువురి జీవితాలలో మార్పు వస్తుందని ఆశిస్తున్నానన్నారు. హువాన్ మాన్యువెల్ తమకు స్ఫూర్తిగా నిలిచాడన్నారు. ఇలాంటి వ్యక్తుల వలన సంస్థకు మంచి పేరు వస్తుందని, ఆయనకు తమ సహకారం వుంటుందన్నారు. ఇలాంటి మారథాన్‌లు వంద పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఒక కిలోమీటరు ఒక జీవితం అంటూ 160కిలోమీటర్లు చేపట్టారు. ఈ నిధిని డోర్నాలలో చేపడుతున్న అభివృద్ధి పనులకు వెచ్చించన్నుట్లు తెలిపారు. 24వ తారీకున ఆర్డీటి మెయిన్ క్యాంపు ఆఫీసు నుండి 130మంది స్పానిష్ బృంద సభ్యులతో పాటు జిల్లా వాసులతో కలసి మారథాన్‌ను చేపట్టి బుక్కరాయసముద్రం, నార్పల మండలాల మీదుగా తాడిమర్రి, శివంపల్లి, ఆత్మకూరు మీదుగా బత్తలపల్లి మండలంలోని తంభాపురంకు చేరగానే దారి పొడవునా ప్రజలు, ఆర్డీటి సిబ్బంది ఘణస్వాగతం పలికారు. అప్పరాచ్చెరువు, గంటాపురం, బత్తలపల్లి గ్రామాల ప్రజలతో పాటు వైకాపా మండల కన్వీనర్ బయపరెడ్డి తదితరులు రోడ్డుపైకి చేరుకుని స్వాగతం పలికారు. బత్తలపల్లికి చేరుకోగానే బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు రోడ్డు కిరువైపులా నిల్చుని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సాగర్‌మూర్తి, సాయికృష్ణ, చంద్రశేఖర్‌నాయుడు, నాగేశ్వర్‌రెడ్డి, నిరంజన్, షీబా, రాధ, దాదాఖలందర్, సిర్రెప్ప, మల్లికార్జున, ప్రమీల, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఏటిఎల్ రుక్మాంగదతో పాటు ఆర్డీటి సిబ్బంది, స్పానిష్ బృందం తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ శ్రీహర్ష తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

అధికారంలో ఉన్నప్పుడు యువతను ముంచి...

ఇప్పుడు యువగళం పేరుతో పాదయాత్రా..?

- సిఎం జగన్‌తో ఎలా పోల్చుకుంటావు నారా లోకేష్ - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఫైర్

సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో

అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గొంతు, యువకుల గొంతునొక్కి ఇప్పుడేమో యువగళం పేరుతో వస్తున్న పప్పు ఎప్పటికీ నివు కాలేరని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం సిండికేటన్‌నగర్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. నక్కపులిని చూపి వాత పెట్టుకున్నట్లుగా గతంలో వైఎస్ జగన్ చేపట్టిన పాదయాత్రను చూసి ఈ రోజు లోకేష్ చేస్తున్నారు. జగన్ పాదయాత్రలో కిలోమీటర్ల పొడవునా లక్షలాది మంది జనాలు కనిపించారు. పదివేల మందిని పోగేసి వారిని లక్షల మందిగా చూపించుకోవాలన్నదే చంద్రబాబు ఆలోచన. మీ రక్తదాహం ఇంకా తీరలేదా..? రక్త దాహం తీర్చుకోవడానికి అనుమతులు లేని పరిస్థితుల్లోనూ పాదయాత్ర చేస్తామంటున్నారు. చట్టాన్ని గౌరవించండి. గతంలో చట్టసభల్లో ఉన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన కుటుంబం నుంచి వచ్చారు. చట్టాలను చేసిన మీరే ఈ రోజు చట్టాలను వ్యతిరేకించడం, ఉల్లంఘించడంతో యువతకు ఏమి సంకేతమిస్తారు. యువత గొంతు ఇదేనని చెప్పబోతున్నారా..? యువతను మోసం చేసిన మీరు మళ్లీ యువగళం అని పేరు ఎలా పెట్టుకుంటారు. రామారావు, తెలుగు దేశం పార్టీకి, టీడీపీ కార్యకర్తలకు మీరు చేసిన ద్రోహాలపై ఆత్మ విమర్శలు చేసుకుని ప్రజల్లోకి రావాలి, ప్రజలకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే ప్రజల్లోకి రావాలని అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. సభలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదు. అయితే నిర్వహణలో నిబంధనలకు లోబడి నిర్వహించుకోమని చెబుతోంది. ఆ నిబంధనలు అతిక్రమించడం వల్లేనే మొన్న కందుకూరులో కానీ, గుంటూరులో కానీ సామాన్య ప్రజల ప్రాణాలు కోల్పోయారు. మరిన్ని ప్రాణాలు పోకూడదనే ఉద్దేశ్యంతో నియమ, నిబంధనలకు లోబడి సమావేశాలు పెట్టుకోవాలని ప్రభుత్వం చెబుతోందని ఎమ్మెల్యే చెప్పారు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు యువతకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన హామీని బుట్టదాఖలు చేసి యువతను నిలువునా మోసగించారు. హిందూపురం నుంచి లోకేష్ గతంలో సైకిల్ యాత్ర చేపట్టాడు. 30 కిలోమీటర్ల ప్రయాణం చేసేందుకు 3 రోజులు పట్టింది. ఆ తర్వాత నావల్ల కాదని చేతులెత్తేశాడు. ఆయన ఎప్పుడూ ప్రజల ద్వారా ఎన్నుకోబడింది లేదు. ఫెయిల్యూర్ క్యాండెట్ అన్నారు. ఆయనను నాయకుడు అనేందుకు కూడా లేదు. రామారావు మనవుడిగా లోకేష్‌కు ఉనికి ఉంది. అదే రామారావుకు వెన్నుపోటు పొడిచిన కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఏమి గళం ఎత్తుతారు అని ప్రశ్నించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో పోల్చుకుంటే ఆయనకు మీకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. జగన్‌మోహన్‌రెడ్డి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు అందించారని ఆయన వివరించారు.

విద్యార్థులతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి

తాడిపత్రి ఎమ్మెల్యే అండతో నా స్థలాలు డిఎస్‌పి కొట్టేయాలని చూస్తున్నారు

విలేకరుల సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి

- ఎస్‌పి, డిఐజి జోక్యం చేసుకోవాలి
- స్పందించండి లేదంటే లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవుతుంది
- మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రిలో డిఎస్‌పి చైతన్య తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయన తనయుడు చెప్పినట్లు నడుచు కుంటున్నారని, నా స్థలాన్ని డిఎస్‌పి కొట్టేయాలని చూస్తున్నారని టిడిపినేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. అనంతపురంలోని లక్ష్మీనగర్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడిపత్రి ఎమ్మెలే య, తాడిపత్రి డిఎస్‌పిపై ఆయన నిప్పులు చెరిగారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి మాటల్లో..ఇటీవల నా భూములపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, అధికారులు పరిశీలించి 1907 నుండి రికార్డులు వున్నాయి ఇది అశ్మిత్‌రెడ్డి పేరుతో వుందని తేల్చారని జె.సి ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. ఎమ్మెల్యే అండతో డిఎస్‌పి చైతన్య నా స్థలాలు కొట్టేయాలని చూస్తున్నారని డిఎస్‌పి అక్రమాలపై ఎస్‌పి, డిఐజి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. మా మేనేజర్ సిరాజ్‌పై అక్రమంగా కేసులు పెట్టాలని నోటీసులు ఇచ్చారు ఆయన గారు చేశారు..ఇప్పటికైనా మా భూములు లాక్కోవాలని చూస్తున్న డిఎస్‌పిపై చర్యలు తీసుకోండి అని జె.సి ప్రత్యేకంగా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా అధికారులు స్పందించండి లేదంటే లా అండ్ ఆర్డర్ బ్రేక్ అవుతుంది అని ఆయన వెల్లడించారు. చర్య తీసుకోకపోతే పోలీసులకు చెడ్డపేరు వస్తుంది అన్నారు. జనం తిరగబడితే తట్టుకోలేరు..తాడిపత్రి డిఎస్‌పిపై విచారణ జరపండి ఈ విషయంపై ఎంత దూరం అయినా వెళతా, ఎమ్మెల్యే, డిఎస్‌పి భద్రం పర్సనల్‌గా వెళుతున్నారు అని జె.సి ఆరోపించారు. రాజకీయం వేరు, వ్యక్తిగతం వేరు డిఎస్‌పి ఇలాంటి వ్యవహారాలు చేయడం సిగ్గుచేటు. ఇప్పటికే తాడిపత్రి డిఎస్‌పిపై కోర్టులో కేసు దాఖలు చేశామని జె.సి ప్రభాకర్‌రెడ్డి వివరించారు.

నెమలి నెమలే.. కాకి కాకే..!

- నారా లోకేష్ పాదయాత్రపై ఎమ్మెల్యే అనంత సెటైర్
- ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్రలు చేసుకోవచ్చు
- వైసీపీ వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
- జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్షాల కుట్రలు

ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అనంతపురం సిటీ, జనవరి 25 ప్రభాతవార్త

.ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు ఎవరైనా చేసుకోవచ్చు. నెమల్లికి, కాకికి చాలా తేడా ఉంది. నెమల్లి ఈకలు పెట్టుకున్నంత మాత్రాన కాకి ఎప్పటికీ నెమలి కాలేదు. నారా లోకేష్ పాదయాత్ర కూడా అంతే. దాని వల్ల ఒరిగేది ఏమీ ఉండదు అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సుదీర్ఘకాలంగా సీఎంగా పని చేశానని చెప్పుకునే చంద్రబాబుకు వైఎస్ జగన్‌ను ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేదన్నారు. నగరంలోని 39వ డివిజన్‌లో బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు డివిజన్ కన్వీనర్ చింతకుంట మధుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఏ రాష్ట్రంలో అందించని విధంగా సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నామని చెప్పారు. గత ఎన్నికలకు ముందు సుదీర్ఘ పాదయాత్ర చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను కళ్లారా చూశారని, అధికారంలోకి రాగానే సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తూ ప్రతి గడపలో సంతోషం నింపుతున్నారని తెలిపారు. వైఎస్ జగన్ పరిపాలన ఇలాగే కొనసాగితే తమకు భవిష్యత్తు ఉండదని గ్రహించి ప్రతిపక్షాలు అందరూ ఏకం కావాలని అంటున్నారన్నారు. 14 ఏళ్లు సిఎంగా ఉన్న చంద్రబాబు వల్ల ప్రజలకు జరిగిన మంచి ఏది లేదన్నారు. అధికార కాంక్ష తప్పితే ఒక రాజకీయ పార్టీగా తెలుగు దేశానికి ప్రజల సంక్షేమం విషయంలో ప్రణాళిక లేదని విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ఒకే సారి 1.25 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని అన్నారు. లోకేష్ పాదయాత్ర వల్ల ఒరిగేది ఏమీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, పలువురు కార్పోరేటర్లు, డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా విభజన హామీల కోసం కేంద్రాన్ని నిలదీస్తాం

జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తున్నర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

- 8 ఏళ్లు గడిచినా ఎపి గురించి పట్టించుకోని కేంద్రం
- వైకాపా ఎంపిలు రాజీనామా చేయాలి
- అనంత నుంచి శ్రీకాకుళం వరకు బస్సు యాత్ర ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో

తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని, విభజన హామీలు నెరవేరుస్తామని పార్లమెంట్ సాక్షిగా నమ్మబలికి ఓట్లు దండుకున్న బిజెపి నాయకులు అధికారంలోకి వచ్చి 8 ఏళ్లు గడిచినా రాష్ట్రాఆనికి ఇసు మంతైనా ప్రయోజనం చేకూర్చ లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కేంద్రంపై విరుచుకు పడ్డారు. ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని,

మిగతా 3లో...

ఓటు హక్కును వజ్రాయుధంలా ఉపయోగించండి

- జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్

ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:

దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మన భారత దేశంలో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును ఒక వజ్రాయుధంలా ఉపయోగించుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, జిల్లా అధికారులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా ప్రతి ఒక్కరికీ జాతీయ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ గీతాలపనతో కార్యక్రమం ప్రారంభమైంది. తరువాత అందరిచేత కలెక్టర్ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ యేడాది బలమైన ప్రజా స్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత అనే నినాదంతో జాతీయ ఓట్ల దినోత్సవాన్ని భారత్ ఎన్నికల కమీషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కును ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకొని ప్రజా స్వామ్య వ్యవస్థకు పునాదిలా నిలబడాలన్నారు. రాజ్యాంగం 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన జాతీయ పౌరుల వయోజన ఓటు హక్కును కులమతాలు, ధనిక, పేద, అక్షరాశ్యులు, నిరక్షరాశ్యులు అనే వివక్ష లేకుండా కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ వెంకటనారాయణ, ఎన్నికల తహశీల్దార్‌లు మైనుద్దీన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మంగళకర కళాశాలలో...

పుట్టపర్తిరూరల్ పరిధిలోని మంగళకర కళాశాలలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా .. మిగతా 4 లో...

గడప గడపతో ఇంటింటికి..పాదయాత్రతో పల్లె పల్లెకు..!

- జనంతో మమేకం..జయంతో పదిలం
- 11 రోజులు..45 గ్రామాలు..93.5 కిలోమీటర్లు
- ప్రజా సంక్షేమ యాత్రతో ప్రజలనాడి పట్టే యత్నం

ప్రజా సంక్షేమ యాత్రతో ప్రజాభిమానం పెంచుకునే యత్నం

తాడిపత్రి, ప్రభాతవార్త

కేతిరెడ్డి పెద్దారెడ్డి...ప్రస్తుతం నియోజకవర్గంలోని పల్లె పల్లెలో మారుమోగుతున్న పేరు ఇది. 2019 సాధారణ ఎన్నికల్లో తాడిపత్రి శాసన సభ స్థానం నుంచి అఖండ విజయం సాధించి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్న నిగర్వి ఆయన. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు అందరినీ 'అన్నా' అని ఆప్యాయంగా పిలిచే ఆయన పిలుపుతో నియోజకవర్గ జనం ఫిదా అయిపోతున్నారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేని ప్రత్యర్థులు అణగదొక్కాలని చూసిన ప్రతిసారీ నేలకు కొట్టిన బంతిలా పైకి లేస్తున్నారు. 'ఇంతై..ఇంతింతై..వటుడింతై' అన్నట్లుగా రోజు రోజుకు నియోజకవర్గ రాజకీయాల్లో బలీయమైన శక్తిగా మారారు. సంక్షేమ పాలనను ప్రజలకు చేరువ చేసి అందరి మన్ననలు పొందుతున్న తమ అధినేత వైఎస్ జగనే తనకు ఆదర్శమని చెబుతూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజా సంక్షేమ యాత్రను ప్రారంభిస్తున్న సందర్భంగా 'ప్రభాతవార్త' ప్రత్యేక కథనం.

3 లో

02ATP27_02ATP27.qxd 25-01-2023 PM 10:32 Page 1

మరోసారి మానవత్వం చాటుకున్న బండి

శివ దీక్షా పరులకు విరాళం ఇస్తున్న బండి

డి.హిరేహాళ్ జనవరి 25 ప్రభాత వార్త : శివ దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ సహాయార్థం రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం అందించి మరోమారు మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో పట్టణ పరిధిలోని టీచర్స్ కాలనీలో వెలసిన శ్రీ ఓంకారేశ్వరస్వామి ఆలయ శివ మాలాదారణ స్వాములు ఆయన్ను కలుసుకోగా మాలాదారణలకు, భక్తాదులకు అన్న సంతర్పణ కోసం రూ. 5,100లు విరాళం అందించారు. ఈ సందర్భగ శివ మాలాదారణ స్వాములు మాట్లాడుతూ అడిగిన ప్రతి ఒక్కరికి చేయూతనందించి ఏదో రూపంలో సేవా కార్యక్రమాలకు లేదనకుండ విరాళం అందిస్తున్న మీకు కోటి దేవతలు దీవెనలు అందించాలన్నారు. అన్న సంతర్పణకు, పేదల వివాహాలకు, దేవాలయాల పునరుద్ధరణకు, నూతన దేవాలయాల నిర్మాణంకు, దేవాలయాల్లో దేవతల కల్యాణ మహోత్సవ సేవలకు తదితర శుభ కార్యాలకు తోచినంత విరాళాలు అందించే మీకు దేవుళ్ళ దీవెనలతో పాటు అన్నివర్గాల ప్రజల మన్ననలు అందాలని వారు తెలిపారు. శివాలయంలో జరుగు ఈశ్వరుడి ప్రత్యేక పూజల్లో, సేవా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది ప్రసాదం తీసుకోవాలని శివ మాలాదారణ స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహా దారులు రవిచంద్ర, వాల్మీకి యవత హరీష్‌కుమార్, ఆ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, కొడాగల్ రుద్ర పాల్గొన్నారు.

పత్తిపంటల ధరలపై అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శెట్టూరు, జనవరి 25 ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మంపల్లిలో ఆర్‌డిటి స్కూల్‌లో పత్తి పంట ధరలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంసిఎక్స్ మెంటల్ అండ్ ఎనర్జీ ట్రేడ్ విత్ ట్రస్టు తరుపున రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు పత్తి ధరలపైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో స్పీకర్ బద్రుద్దిన్ ఖాన్ రైతు సంఘం మేనేజర్ నటరాజు పాల్గొన్నారు. స్పీకర్ బద్రిద్దిన్ ఖాన్ మాట్లాడుతూ.. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాలలో మా సంస్థ రైతు సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించి రైతులకు మంచి ధరలు వచ్చుటకు మేము ప్రయత్నం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు హరి, రవి శ్రీరాములు, పెద్ద గంగన్న, తిప్పేస్వామి, రామకృష్ణ, బాబు, సురేష్, రంగస్వామి, వన్నూరుస్వామి, చెన్నకేశవులు, పురేంద్ర, నాగరాజు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు

రామాంజినేయులు మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త : మున్సిపాలిటీ కేంద్రంలో ఒంటిమిద్ది చెందిన టిడిపి సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి బావమరిది రామాంజినేయులు స్వర్గస్తులయ్యారు. ఆయన భౌతిక కాయానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులుచౌళం మల్లికార్జున, పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, ఉటంకి రామాంజినేయులు, మాజీ కౌన్సిలర్ గోపాల్, వెంకటరెడ్డి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విధ్యార్థులకు అవగాహన

అవగాహన కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 25 ప్రభాతవార్త, : 13 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ బాలకిషన్ గురుకుల పాఠశాల విధ్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురశ్కరించుకొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విధ్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన సమాజంలో ఓటుహక్కు ప్రాదాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ వెంకట్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

-రోగులను పరీక్షించి మందులు అందించిన వైద్యాధికారి డా॥ఎస్.యండి.షఫీ

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త

పట్టణంలోని 8వ వార్డు పాతపేట అల్లిపీరా స్వామి గుడివద్ద బుధవారం ఉరవకొండ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో జరిగిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ఎస్.యండి.షఫీ రోగులను పరీక్షించి జ్వరం, కీళ్ల నొప్పులు, దగ్గు, ఆయాసం, చర్మరోగాలు, మధుమేహం, రక్తపోటు తదితరాలకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి, వృక్షాలను, జీవ జంతువులను, ధర్మమమును రక్షించినట్లైతే అవి మన దీర్ఘాయుషును, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇస్తాయన్నారు. ప్రకృతికి, పంచభూతాలైన మట్టి, నీళ్లు, అగ్ని, వాయువు, ఆకాశానికి మన జీవనానికి చాలా మంచి సంబంధం ఉందన్నారు. వారంలో ఒకరోజైనా ఎత్తైన ప్రదేశాలలో, ఉద్యానవనాల్లో, నదుల దగ్గర విహరించి అక్కడ ఉన్న చైతన్య శక్తిని గ్రహించి ఆనందాన్ని, సంతృప్తిని, శాంతిని పొందాలన్నారు. మోక్కలను విరివిగా పెంచాలని, పొగాకు, ధూమపానం, గుట్కాలు, మధ్యపానం, గంజాయి వంటి మాదకద్రవ్యాలు తీసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎముకల నిపుణులు డాక్టర్ ఖాశీం, ఫార్మసిస్టు హెచ్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో రోగిని పరీక్షిస్తున్న సీనియర్ అయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎస్.యండి.షఫీ

గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:

భారత 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ఈ వేడుకలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ కోరారు. బుధవారం పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, మరియు సంబంధిత అధికారులతో కలసి వేడుకల నిర్వాహణకు సంబంధించి ముస్తాబవుతున్న సభ వేదికను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్ కవాతు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సిసి, స్కౌట్, విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపి ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత పోలీస్ శాఖ ఆధ్వర్యంలోపోలీస్ కవాతు, స్వాతంత్రసమరయోధుల కుటుంబాలతో ముఖాముఖి, వివిధ పాఠశాలల్లో కళాశాలలకు చెందిన విద్యార్థనీ విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఫోటో ఎగ్జిబిషన్ మరియు స్టాళ్ళ ఏర్పాటు జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రముఖు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రజలు గురువారం ఉదయం 08:30 గంటలలోపు హాజరై విరివిగా పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

రామకృష్ణారెడ్డి హత్యకేసులో గోపికృష్ణకు బెయిల్

హిందూపురం, జనవరి 25 ప్రభాతవార్త

వైకాపా నియోజకవర్గం మాజీ సమన్వయకర్త చౌలూరు రామకృష్ణారెడ్డి హత్య కేసులో నిందితుల్లో ఒకరైన ఎంఎల్సి మహమ్మద్‌ఇక్బాల్ అప్పటి వ్యక్తిగత కార్యదర్శి గోపికృష్ణకు బుధవారం బెయిల్ మంజూరు చేస్తూ జిల్లా అదనపు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన రామకృష్ణారెడ్డి హత్య కేసులో మొత్తం 14 మంది నిందితులు వుండగా అందులో ఒక మహిళ ఇప్పటికీ పరారీలో వుండగా మిగిలిన 13 మందిలో ఎ-1 నుండి ఎ-5 వరకు 5 మంది జైలులో వున్నారు. మిగిలిన 7 మందికి ఇప్పటికే బెయిల్ మంజూరైంది.

విగ్రహం ఏర్పాటుకు విరాళం



విరాళం అందచేస్తున్న చలపతి

హిందూపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త

బిజెపి ప్రజాపోరు యాత్ర అసెంబ్లీ కన్వీనర్ చలపతి తన జన్మదినాన్ని పురస్కరించుకుని మేళాపురం ధన్‌రోడ్డులోని శ్రీఆజనేయస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేయనున్న ఏకశిల విగ్రహానికి 1,00,116 రూపాయలను విరాళంగా కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చలపతికి కృతజ్ఞతలు తెలిపారు.

రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యాధికారి

-వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

-ప్రశ్నించిన వారిపై దిక్కున్నచోట చెప్పుకో అంటూ బెదిరింపులు

-మీడియాను ఆశ్రయించిన బాధితుడు

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం , బిజెపి మండల కార్యదర్శి తిమ్మప్ప

విడపనకల్లు, జనవరి 25 ప్రభాతవార్త :

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల తీరు మారడం లేదు. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ రోగులను గాలికొదిలేస్తున్నారు. రోగులకు చికిత్స అందించాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స కాలంలో వైద్యం అందించాల్సిన వైద్యులు రోగులను ఏమాత్రం పట్టించుకోవట్లేదు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి బయటపడింది. నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటూ వైద్యుడు బెదిరించిన సంఘటన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది. ఆ వైద్యాధికారిపై ఇప్పటికే వైద్యం అందించడంలో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల కార్యదర్శి ఉప్పర తిమ్మప్పపై వైద్యుడు డాక్టర్ జె.వి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వైద్యుని గది ముందు రోగులు వైద్యం కోసం వేచి చూస్తున్నా వైద్యాధికారి మాత్రం తన గదిలో లాక్ చేసుకుని గంటల తరబడి బయటకు రాకుండా వుండడంతో రోగులు వైద్యాధికారి ఎక్కడున్నాడని ప్రశ్నించడంతో భోజనం చేస్తున్నాడని బయటే వేచి వుండమని చెప్పాలంటూ అటెండర్ సమాధానం ఇచ్చారు. ఇంతలోనే వైద్యాధికారి తలుపు తీసి మాట్లాడుతున్న అతన్ని లోపలికి పంపమనగా ఉప్పర తిమ్మప్ప లోపలికి వెళ్లాడు. అతను వైద్యునితో భోజనానికి ఇంకా సమయం వుందండి వున్న కొద్ది మందిని చూసి పంపించండి సార్ అని వైద్యాధికారిని వేడుకొనగా వైద్యాధికారి తనపై దుర్భాషలాడినట్లు తెలిపారు. ఏమి నువ్వు చెప్పినట్లు మేము వినాలా నువ్వేమైనా ఇక్కడ డబ్బులు ఇచ్చి వైద్యం చేయించుకుంటున్నావా ఉచితంగా వైద్యం చేస్తున్నామని మమ్ములను నువ్వు ప్రశ్నిస్తావా అంటూ ఫస్ట్ నువ్వు ఇక్కడ నుండి బయటకు వెళ్లి మాట్లాడు అంటూ అతనిపై మండిపడ్డారు. ఉప్పర తిమ్మప్ప మీడియాకు సమాచారం ఇవ్వడంతో జరిగిన సంఘటనపై మీడియా వారు వివరాలు తెలుసుకోవడానికి పిహెచ్‌సికి వెళ్లి వైద్యాధికారిని సంప్రదించగా డాక్టర్ మీకు అవసరం లేదు. మేము చూసుకుంటాం వెళ్లండి అంటూ నిర్లక్ష్య సమాధానం ఇచ్చారు. వైద్యులు రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త : విద్యార్థులు తప్పక ఓటు హక్కును కలిగివుండి ఎన్నికల సమయంలో దాన్ని నీతినిజాయితీగా ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజాస్వామ్యాన్ని బలపరిచేవిధంగా వినియోగించాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాజనీతిశాస్త్రం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాణిజ్యశాస్త్ర ఇంచార్జ్, రాజనీతిశాస్త్ర అధ్యాపకులు యం.సిరాజ్‌అలిఖాన్ విద్యార్థులచేత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఓటరు నమోదు పర్యవేక్షకులు, కళాశాల కంప్యూటర్ అప్లికేషన్ అధ్యాపకులు యు.సీతారామ్ గుప్త, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్ వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు బి.రామాంజినేయులు, డి.ప్రభాకర్, డా॥పి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగామాళమ్మదేవి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన

అమరాపురం, జనవరి 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన గంగామాళమ్మదేవి అమ్మోరు నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా బుధవారంశ్రీ మైలాలింగేశ్వరస్వామి సుప్రభాతసేవ, గంగామాళమ్మ దేవికి సంకల్ప గణపతిపూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అదే విధంగా మైళారక్షేత్రం శ్రీ గురు వెంకప్పయ్య స్వామిజీ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో గంగా పూజ నిర్వహించి వీర గాసే నృత్య ప్రదర్శన ద్వారా పూర్ణ కుంభాలను ఊరేగింపు నిర్వహించారు. అదే విధంగా ప్రతి ఇంటి నుంచి మహిళలు గంగామాళమ్మ ఆలయానికి తరలివెళ్లారు.

ఓటు ప్రాధాన్యత ఎనలేనిది

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 25 ప్రభాతవార్త : నేటి యువత ఓటు హక్కు పట్ల అవగాహన కల్పించుకోవాలని సమాజ నిర్మాణంలో ఓటుకు వున్న ప్రాధాన్యత ఎనలేనిదని తహశీల్దార్ బహాబూబ్ బాషా పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు పట్ల అవగాహన కల్పించారు. ఓటు హక్కు ఎలా పొందాలో తెలిపారు. అనంతరం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ గావించారు. అదేవిధంగా రెవెన్యూ కార్యాలయంలో సైతం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, ఎండి రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ అరవింద, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్విజ్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

-విద్యాసంస్థలకు అందించిన జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్.మమత సిబ్బందికి బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త : 23వ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'వ్యవసాయం ప్రాధాన్యత, రైతు ఔన్నత్యంపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు బహుమతులను అందించారు. బుధవారం పోటీలు నిర్వహించి కళాశాలలు, పాఠశాలలకు వెళ్లి ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులకు బహుమతులు అందించి పోటీల్లో ప్రతిభకనబర్చి మోదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పంపిణీ చేయాలని సూచించారు.

బంజారా: కుంభమేళాకు వెళుతున్న బంజారాల వాహనాన్ని జెండా ఊపి సాగనంపుతున్న బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్

రూపానాయక్ తండా నుండి కుంభమేళాకు తరలిన గిరిజనులు

-జెండా ఊపిన బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రూపానాయక్ తండా గ్రామానికి చెందిన బంజారాలు బుధవారం ఈనెల 25 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని బలగావ్ జిల్లా జామ్‌నేర్ తాలుకా గోద్రితండాలో జరిగే అఖిల భారత బంజారా కుంభమేళాకు బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్ నేతృత్వంలో తరలివెళ్లారు. స్థానిక సామాసంగ్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం బంజారాలు వెళుతున్న ప్రత్యేక వాహనాన్ని బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్, స్థానిక నాయకులు దాసునాయక్‌తో కలిసి జండా ఊరి సాగనంపారు. రూపానాయక్ తండా బంజారాలు కుంభమేళాలో హోళి లేంగి, ఢాల్ తల్వార్, బంజారా సంస్కృతి సంప్రదాయాల గేయాలు ఆలపించనున్నారు.

క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఫాస్టర్ ఆరోగ్యనాథన్

-సీడబ్ల్యూఏ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కార్యవర్గ నూతన గౌరవాధ్యక్షుడు ఫాస్టర్ ఇస్మాయిల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 25 ప్రభాతవార్త

క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ (సీడబ్ల్యూఏ) ఉరవకొండ నియోజకవర్గ నూతన అధ్యక్షుడిగా రెవరెండ్ ఫాస్టర్ ఆరోగ్యనాతన్ ఎన్నికయ్యారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని చర్చిలో బుధవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా ఫాస్టర్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులుగా ఫాస్టర్ యం.ఆనంద్, కార్యదర్శిగా ఫాస్టర్ కె.జాషువానంద్, సహాయ కార్యదర్శిగా ఫాస్టర్ విక్రమ్‌పాల్, కోశాధికారిగా ఫాస్టర్ సురేష్, గౌరవసలహాదారునిగా ఫాస్టర్ ప్రభాకర్‌లను ఎన్నుకున్నట్లు అసోసియేషన్ తెలిపింది. నూతన కార్యవర్గ బాధ్యులు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం, దైవజనుల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు.

రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మేయర్ ఎం.రాజేశ్వరిలు

బళ్లారి, జనవరి25, ప్రభాతవార్త ; నగరంలోని మీనాక్షి సర్కిల్‌లో గల జిల్లా చేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ కార్యాలయం రోడ్డు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, మేయర్ ఎం.రాజేశ్వరిలు బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో సదరు రోడ్డును తమ చేంబర్ సంస్థ సొంత ఖర్చుతో అభివృద్ధి చేస్తుందని, అందుకు అనుమతినివ్వండని నగరపాలికెకు విజ్ఞప్తి చేశామని చేంబర్ సంస్థ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. అయితే ఎట్టకేలకు మహానగరపాలికె వారుస్పందించి ఈ రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్‌లు నిర్మించి రోడ్డు అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డును రూ.9 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో మేయర్ ఎం.రాజేశ్వరి సుబ్బరాయుడు, కార్పొరేటర్ కె.ఈరమ్మ, గౌరవ కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఎ.మంజునాథ్, కె.రమేష్‌బుజ్జి, కె.సి.సురేష్‌బాబు, దొడ్డన్నగౌడ, సొంతగిరిధర్, సుబ్బరాయుడు, సంస్థ పదాధికారులు, కార్యవర్గసమితి సభ్యులు, వివిధ కమిటీల చైర్మన్‌లు, పాలికె అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీజేపీచే విజయసంకల్ప అభియాన్

బీజేపీ విజయసంకల్ప యాత్రలో గ్రామాల్లో కరపత్రాలను పంచుతున్న బీజేపీ నాయకులు

బళ్లారి, జనవరి25, ప్రభాతవార్త ; జిల్లా బీజేపీ పార్టీ విజయ సంకల్ప అభియాన్ కింద తాలూకాలోని అసుండి, రూపనగుడి, కుంటనహాల్, లింగదేవనహళ్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ వైఎం సతీష్ నేతృత్వంలో బుధవారం నాడు ఇంటింటికి వెళ్లి పార్టీ పతాకాన్ని అందజేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి యోజనల గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఇదే సందర్భంలో మోటార్ బైకులకు బీజేపీ విజయసంకల్ప అభియాన్ అనే స్టిక్కర్‌లను అందజేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు జి.మురహరగౌడ, రూరల్ అధ్యక్షుడు హెచ్‌ఆర్ మల్లికార్జునగౌడ, యువమోర్చా అధ్యక్షుడు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యం, స్వచ్ఛత, నైర్మల్లీకరణ, విద్య, రోడ్లు, విద్యుత్, పీఎం కిసాన్ తదితర యోజనలను జారీలోకి తీసుకొచ్చాయని, ఈ యోజనల గురించి గ్రామీణ ప్రజల్లో జాగృతి కల్పించి ఉత్తమ భవిష్యత్‌కు బీజేపీ హామీ అనే నినాదాన్ని ప్రజలకు చాటిచెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఇంటింటి విజయసంకల్ప అభియాన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.

సిరుగుప్ప ఎమ్మెల్యే సోమలింగప్పచే పోలీసు వాహనాల అందజేత

సిరుగుప్ప ఎమ్మెల్యే సోమలింగప్ప, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌కు పోలీసుల వాహనాలు అందజేస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, జనవరి25, ప్రభాతవార్త ;

జిల్లాలోని సిరుగుప్ప ఎమ్మెల్యే ఎం.ఎస్.సోమలింగప్ప తన శాసనసభ్యుడి కోటా నిధులతో రూ.20 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన రెండు బొలెరో పోలీసు వాహనాలను జిల్లా పోలీసుశాఖకు బుధవారంనాడు అందజేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో రెండు వాహనాల తాళాలను ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారుకు అందజేశారు. శాంతిభద్రతలు కాపాడేందుకు జిల్లా పోలీసుశాఖ అహర్నిశలు కార్యం నిర్వహిస్తుందని, ప్రజల రక్షణలో, భద్రతలో పోలీసుశాఖకు అవసరమైన వాహనాల వ్యవస్థ కూడా సిద్ధంగా ఉండాలని, ఈ నేపథ్యంలో తాను జిల్లా పోలీసుశాఖకు ఈ నూతన వాహనాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో సిరుగుప్ప తాలూకా సిరిగేరి పోలీస్‌స్టేషన్ పీఎస్ఐ రంజిత్‌కుమార్, సిరుగుప్ప స్టేషన్ సీఐ యశ్వంత్ బిసినహళ్లిల ఉపయోగానికి ఈ వాహనాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో బళ్లారి రూరల్ డీయస్పీ సత్యనారాయణరావు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5వ తేదీ వరకు హెచ్‌ఎల్‌సీకి నీరు వదలండి

- తుంగభద్ర రైతుసంఘం డిమాండ్

బళ్లారి, జనవరి25, ప్రభాతవార్త ;

తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ కాలువకు ఫిబ్రవరి 5వ తేదీ వరకు నీరు వదలాలని తుంగభద్ర రైతుసంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తంగౌడ డిమాండ్ చేశారు. బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన తుంగభద్ర జలాశయం హెచ్‌ఎల్‌సీ కాలువ పరిధిలో సుమారు 1.99 లక్షల ఎకరాల్లో రైతులు అతివృష్టి, వరదల కారణంగా మిరప, పత్తి, మ

03ATP25_03ATP25.qxd 25-01-2023 PM 11:22 Page 1

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

- ఎమ్మెల్యేకు వినతించిన సిఐటియు నాయకులు

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డికి సిఐటియు, అనుబంధ మున్సిపల్ యూనియన్ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, నగర అధ్యక్షులు బండారు, ఎరిస్వామి, ఉపాధ్యక్షులు శేషేంద్రకుమార్, నగర కోశాధికారి తిరుమలేష, రెగ్యులర్ కార్మికుల కమిటీ సభ్యులు నల్లప్ప, ముత్తు, కమిటీ సభ్యులు మరియమ్మ, ఎం.ఎరిస్వామి, సిఐటియు నగర ఓల్డ్ అండ్ న్యూ ప్రధాన కార్యదర్శిలు వెంకటనారాయణ, మురుజ, కలిసి మున్సిపల్ రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, ఇంజినీరింగ్ మలేరియా, గార్బేజ్, కోవిడ్, ఎన్ఎంఆర్, సిఎల్ఎపి కార్మికులకు ఎనోనసార్లు మరపెట్టుకున్నా సమస్యలు నరిష్కరించలేదని వెంటనే పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడు తూ.. కార్మికుల సమస్యల గురించి గత కొన్ని సంవత్సరాలుగా అధికారు లకు ఎప్పటికప్పుడు వినతిపత్రా లు అందజేసి వివరిస్తున్న సమస్యలు పరిష్కారం చేయ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కార్మికులకు సంబంధించిన పనిముట్లు, రక్ష ణ పరికరాలు సకాలంలో ఇప్పి ంచాలని, రెగ్యులర్ కార్మికులకు బకాయి ఉన్న యూనిఫాం, కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పు లు, కుట్టుకూళ్లు, ఔట్‌సోర్సింగ్ కార్మి కులుగా పనిచేస్తూ మరణిం చిన 35 మంది కార్మికులకు ఇపి ఎఫ్ డెత్ క్లైమ్స్, ఇఎస్ఐ ద్వారా వారి కుటుంబ సభ్యలకు కావాల్సిన బెనిఫజట్స్‌ను వచ్చేలా చూడాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పిజేఆర్ ట్రస్టు సేవలు అమోఘం

- ప్రజాక్షేత్రంలో జగన్‌కు తగిన మూల్యం తప్పదు - పిజేఆర్ ట్రస్టు నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

.క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్.

డిఎస్పీ నరశింగప్పకు క్యాలెండర్‌ను అందజేస్తున్న పిజేఆర్ ట్రస్టు సభ్యులు.

పామిడి, జనవరి 25 ప్రభాతవార్త

పిజేఆర్ ట్రస్టు అందిస్తున్న సేవలు అమోఘమని టిడిపి ఇన్‌చార్జ్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ కొనియాడారు. టిడిపి ఇన్‌చార్జ్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ బుధవారం పట్టణంలోని ఆయన స్వగృహం నందు పిజేఆర్ ట్రస్టు 2023 నూ తన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికసేవ వైపుగా అడుగులు వేసిన పెరుమాళ్ళ జీవానం దరెడ్డి తన పిజేఆర్ ట్రస్టు ద్వార అందిస్తున్న సేవా కా ర్యక్రమాలను విస్తరింపజేస్తూ నిరుపేద ప్రజల అభ్యున్నతికి పాటుపడ ుతున్నారని తెలిపారు. సేవకు ప్రతిరూపంగా మారిన పిజేఆర్ ట్రస్టు కుల మతాలకు అతీతంగా అటు ట్రస్టు ఇటు టిడిపి కార్యక్రమాలతో క్యాలెండర్లను రూపొందించి నా ద్వార ఆవిష్కరించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈనెల 27న కుప్పం నుం డి యువగళం పేరుతో నారాలోకేష్ ప్రారంభిస్తున్న పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినప్పటికీ నారాలోకేష్ పాద యాత్రను జయప్రదం చేస్తామని జితేంద్ర గౌడ్ వెల్లడించారు. అనంతరం పిజేఆర్ ట్రస్టు సభ్యులు డిఎస్పీ నరశింగప్ప, పట్టణ కన్వీనర్ బండారు ఆనంద్, వస్త్ర వ్యాపార ధుఖానాలు, వ్యాపార సముదాయాలు, టీ స్టాళ్ళు, ఆటో డ్రైవర్లు, రైల్వే కూలీలు, స్టేషన్ వద్ద పలు వురికి క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో ట్రసు సభ్యులు శ్రీరాములు, మహేంద్ర, రామాంజనేయులు, ప్రసాద్‌రెడ్డి, హనుమంతరెడ్డి, ఏప్పన్న, లక్ష్మికాంతరెడ్డి, నాగిరెడ్డి, ఆలం నవాజ్, సాకే గోవిందు, శ్రీనివా సులు, ఓబుళేసు, రాజశేఖ ర్, సురేష్, మహేష్, సుంకిరెడ్డి, అన్నమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో క్రీడాకారులు విజయాలు సాధించాలి

- బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు - ముగిసిన మోదీ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు

అనంతపురం సిటీ, జనవరి 25 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సాధనలో మహనీయులు పోరాడిన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని క్రీడలలో క్రీడాకారులు విజయాలను సాధించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సూచించారు. మూడు రోజులపాటు భారతి య జనతా యువ మోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన మోదీ కబడ్డీ టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన వారికి బుధవారం బహుమతులను ప్రధానం చేశారు.

కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి, యువ మోర్చ రాష్ట్ర కార్యదర్శి గంగినేని రాజేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ఇండోర్ కోచ్ రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి వారు బహుమతుల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో బిజెపి నేతలు సూర్యప్రకాష్, అంజి బాబు, శ్యామ్ సుందర్, చైతన్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న సందిరెడ్డి శ్రీనివాసులు

ప్రత్యేక హోదా విభజన హామీల కోసం కేంద్రాన్ని నిలదీస్తాం

(మొదటి పేజీ తరువాయి) విభజన హామీలు అమలు పరచాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర ంయలో అనంతపురంజిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వరకు చేపట్టిన బస్సు యాత్రను రామకృష్ణ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ సహా ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్దయర్శి వేమయ్య యాదవ్; స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు సీతారామరాజు మేనల్లుడు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరనయ్యారు.

ముందుగా జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ.. 8 ఏళ్ల పై చిలుకు అధికారంలో ఉన్నఏ బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఏపిలో తమని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కోరడం సిగ్గుచేటన్నారు. సోము వీర్రాజు సిగ్గు లజ్జ లేకుండా మాట్లాడుతున్నాడని రాష్ట్రానికి ఏమి చేశారని బిజెపికి అధికారం ఇస్తారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాలను చేకూర్చడంలో వైసీపీ ప్రభుత్వ ఘోరంగా విఫలమైందని సిఎం జగన్ రాష్ట్రప్రజలకు సమాధానంచెప్పాలని డిమాండ్ చేశారు. 25 మంది ఎంపిలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పిన సీఎం జగన్‌కు నేడు 31 మంది ఎంపిలు ఉన్నా ఏమి చెయ్యలేక పోయారని అంటూ ఘాటుగా విమర్శించారు. వైసీపీ ఎంపిలందరూ చికెన్ బిర్యాని తిని పార్లమెంట్ హైస్‌లో నిద్రపోతున్నారా అంటూ సిపిఐ రామకృష్ణ వ్యంగ్యాస్త్రాలు సాధజంచారు. రాష్ట్రం నుంచి ఢిల్లీ వెళ్లిన వైసీపీ ఎంపిలు ఒక్కరు కూడా ప్రత్యేక హోదాపై ఎందుకు మాట్లాడటం లేదని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై మాట్లాడటానికి చేతకాని వక్షంలో ఏపికి చెందిన పార్లమెంట్ సభ్యులందరూ రాజీనామా చెయ్యాలని సిపిఐ రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని విద్యార్థి యువజన సంఘాలు చేపట్టిన సమర యాత్రకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు జాన్సన్‌బాబు, శివారెడ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు లెనిన్‌బాబు, రాజేంద్ర, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, ప్రొఫెసర్ సదాశివానందరెడ్డి, పిడిఎస్‌యు నాయకుడు రాజశేఖర్, రాష్ట్రప్రధాన కార్యదర్శి భాస్కర్, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, విఎస్‌విఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్, బిసిఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షులు సాకే నరేష్, బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ నాయకులు సురేష్, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు వేమన్న, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృద్వి, విఎస్ఐవి రాష్ట్ర అధ్యక్షుడు రామన్న, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కుళ్లాయ్‌స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆనంద్, సంతోష్‌కుమార్, పిడిఎస్‌యు జిల్లా కార్దయర్శి వీరేంద్రప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసిహారెడ్డి, ఎఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తున్నర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అంతా మా ఇష్టం..?

- విధులకు సమయపాలన పాటించని ప్రభుత్వ ఉద్యోగులు - ఉదయం II గంటలైనా కార్యాలయాలకు రాని అధికారులు.. కుర్చీలన్నీ ఖాళీ ధర్శనమిస్తున్న వైనం...!

ఖాళీ కుర్చీలతో దర్శమిస్తున్న తహశీల్దార్ కార్యాలయం

ఆత్మకూరు, జనవరి 25 ప్రభాతవార్త

మా కార్యాలయం మా ఇష్టం.. మేము వస్తే వస్తాం.. లేకుంటే లేదు.. ఎక్కడి నుంచైనా విధులను నిర్వహిస్తాం.. మమ్మిల్ని ఎవరేం చేయలేరు.. అని మండల తహాశీల్దార్ కార్యాలయ అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రధర్శిస్తు న్నారు. బుధవారం ఉదయం 11 గంటలు అవుతున్నప్పటికీ కార్యాలయానికి రాని ఉద్యోగులు కొందరు మీడియా మిత్రులు అక్కడికెళ్ళి ఆరా తీయగా క్యాంపుకు వెళ్ళారని వస్తారని అక్కడి సిబ్బంది చావు కబురు చల్లగా చెబుతున్నారు. ఇదేదో మారు మూల ప్రాంతాలైన గ్రామ సచివాయాలు కాదండి బాబు ఆత్మకూరు మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు విధులకు సమయపాలన పాటించక పోవటం కారణంగా కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తుండటం గమనార్హం.

మండలంలో ప్రజలకు ఎలాంటి అవసరమొచ్చినా సచివాలయాలు కాకుండా మండల కేంద్రంలోని తహాశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు ప్రజలు అనునిత్యం సమస్యలతో రాకపోకలు సాగిస్తుంటారు. ఈక్రమంలో ఉదయం 11 గం టలై నా అధికారులు రాకపోవటంతో సమస్య లతో అక్కడి కొచ్చిన ప్రజలు అధి కారుల తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వమేమో ఎక్కడి సమస్యలను అక్కడ పరిష్కరిస్తాం.. పథకాలన్నీ ప్రజల ధరికే చేరుస్తా మంటూ ప్రకటి స్తున్నప్పట ికీ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అధికార యంత్రాంగం కార్యాలయాలకు సమయపాలన పాటిం చకుండా ఇష్టా రాజ్య ంగా వ్యవహరిస్తుండటంతో మా సమస్యలను ఎవరితో చెప్పుకోవా లంటూ ప్రజలు వాపోతున్నారు. ప్రైవేట్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ తమ విధులను సక్రమం గా నిర్వహి స్తుంటారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలందించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం విధులకు సమయపాలన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రధర్శిస్తుండటం ఎంతవరకు సమంజ సమన్నది పలువురి వాధన. ఇప్పటైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకుని అలసత్వం వహించే ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమిస్తూ ప్రజాభ్యున్నతికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు కోరుతున్నారు.

గడప గడపతో ఇంటింటికి..పాదయాత్రతో పల్లె పల్లెకు..!

చెక్కుచెదరని జనాభిమానానికి నిదర్శనం

II రోజుట్లో 45 గ్రామాలు చుట్టేసే యాత్ర ప్రణాళిక

అభినేతే ఆదర్శమంటున్న జననేత కేతిరెడ్డి పెద్దారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మరవలేని మరో విజయం కోసం..!

2019 సాధారణ ఎన్నికల్లో ప్రజల చెంతకు ఎక్కువగా రాలేకపోయినా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అంతా తామై తన విజయానికి కృషి చేసిన విషయాన్ని మరువని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిత్యం ప్రజల్లోనే ఉంటూ నిజమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజా సంక్షేమమే పరమావధి అనే ప్రభుత్వ లక్ష్యాన్ని పరుగెత్తిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మండల కేంద్రాల్లో 'కాల్ సెంటర్'లను ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను స్వీకరించే కార్యక్రమానికి ఇటీవలే యాడికి నుంచి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' అనే కార్యక్రమంతో ఇప్పటి వరకు ఇంటింటికి తిరుగుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి మరువలేని మరో విజయం కోసం ప్రస్తుతం ప్రజా సంక్షేమ యాత్రతో పల్లె పల్లెను స్పృశించనున్నారు.

ఃపెద్దారెడ్డికి గెలుపుబాట వేసిన పెద్దవడుగూరు..! 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కేతిరెడ్డి పెద్దారెడ్డికి తిరుగులేని విధంగా 7,567 ఓట్ల ఆధిక్యత రాగా అందులో 6,278(82.96%)ఆధిక్యత పెద్దవడుగూరు మండలం నుంచి వచ్చిందే. తనను అపూర్వంగా ఆదరించిన పెద్దవడుగూరు మండలం అంటే కేతిరెడ్డి పెద్దారెడ్డి కూడా ఓ ప్రత్యేక అభిమానం చూపుతున్నారు. మండలంలోని 45 గ్రామాలకు గానూ నాగలాపురం, తెలికి,కొండుపల్లి, వీరన్నపల్లి గ్రామాల్లో మాత్రమే 2019 ఎన్నికల్లో తెదేపాకు స్వల్ప ఆధిక్యత రావడం గమనార్హం. దాదాపు 16,300 మంది రైతులకు సంక్షేమంతో పాటు సాగునీరు అందించడంలోనూ, రూ. 7 కోట్ల వరకు పంటల బీమా అందించడంలోనూ ప్రాధాన్యత చూపి ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. ఈ మండలం వ్యవసాయ ఆధారితం కావడంతో వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన కేతిరెడ్డి పెద్దారెడ్డిని అక్కున చేర్చుకుందని అందరూ అంటుంటారు. అందుకే తాడిపత్రి పట్టణం, తాడిపత్రి గ్రామీణ ప్రాంతాలను తోసేసి పెద్దారెడ్డికి పెద్దవడుగూరు మండలం గెలుపు బాట వేసింది.

ఃప్రత్యేకతను పెంచుకొని..ప్రత్యర్థులను తుంచుకొని..! నియోజకవర్గంలో గెలుపోటములను నిర్ణయించే స్థాయికి చేరుకున్న పెద్దవడుగూరు మండలంలో తన ప్రత్యేకతను మరింత పెంచుకొని ప్రత్యర్థులను మరోసారి తుంచేయాలనే ఆలోచనతోనే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన ప్రజా సంక్షేమ యాత్రను ఈ మండలం నుంచే ప్రారంభిస్తున్నారు. ఈ మండలంలో 46 పోలింగ్ కేంద్రాలుండగా కాశేపల్లి నుంచే మొదటి పోలింగ్ కేంద్రం ప్రారంభం కానుండటంతో ఇక్కడి నుంచే తన యాత్రను ఆయన ప్రారంభిస్తున్నారు. 11 రోజుల పాటు మండలంలోని 45 గ్రామాలను చుట్టేసేలా ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు ఈ యాత్ర కొనసాగనుంది. మధ్యలో ఈ నెల 29, ఫిబ్రవరి 5వ తేదీన మాత్రమే విరామం తీసుకుంటున్నారు. కాశేపల్లి నుంచి పెద్దవడుగూరు వరకు సాగే ఈ యాత్రలో ఆయన మండలంలోని 35,997 మంది ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేయనున్నారు. మొత్తం 93.5 కి.మీ. యాత్ర చేసి ఫిబ్రవరి 7వ తేదీన ప్రతిష్టాత్మకంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. 2019 ఎన్నికల్లో తనకు పోలైన 17,181 ఓట్ల సంఖ్యను 2024 ఎన్నికలకు మరింత పెంచుకోవాలని పెద్దారెడ్డి పట్టు బిగిస్తున్నట్లు తెలుస్తోంది.

అక్కినేనిపై బాలకృష్ణ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- అక్కినేని అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు సతీష్‌బాబు

అనంతపురం సిటీ, జనవరి 25 ప్రభాతవార్త

అక్కినేని నాగేశ్వర్‌రావుపై ఎమ్మెల్యే బాలకృష్ణచేసిన వ్యాఖ్య లు వెనక్కి తీసుకోవాలని లేదంటే తమ సత్తా ఏమిటో చూపిస్తామని అక్కినేని అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు సతీష్‌బాబు హెచ్చరిం చారు. నగరంలోని ప్రెస్‌క్లబ్ లో బుధవారం అక్కినేని అభిమాన సంఘం నేతలు విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెన్నై నుంచి ఆంధ్ర ప్రదే శ్‌కు తెలుగు సినీ ఇండస్ట్రీని తీసుకొచ్చిన ఘనత అక్కినేని నాగేశ్వ ర్‌రా వుకి చెందుతుందన్నారు. ఎంతో ఉన్నత భావాలు కలిగిన అక్కినేని నాగేశ్వ ర్‌రావు రంగారావులపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకర మన్నారు. ఇప్పటికైనా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో అక్కినేని అభిమాన సంఘం నేతలు రమేష్, జోసఫ్ అలీ, గోపాల్, నాగరాజు, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అక్కినేని అభిమాన సంఘం నేతలు

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినీలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లాస్థాయిలో నిర్వహించిన అండర్ 17 కబడ్డీ పోటీలలో పాల్గొని విజేతలైన స్థానిక ఆది మూర్తి నగర్ ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం అనంతపురం విద్యార్థులను అభినందించిన జిల్లా బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బు కొఠారి సూపరింటెండెంట్ నాగరత్న, అనంతపురం డివిజన్ సహాయ బిసి సంక్షేమ అధికారి సుభాషిని, వసతి గృహ సంక్షేమ అధికారి టి.ఆదిలక్ష్మి ఈ సందర్భంగా వసతి గృహ విద్యార్థులు కె.రాహేల్‌రాణి, కె.నందిని, కె.మణి, జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. వీరు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో మన జిల్లానుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మేడం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా పాల్గొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మన బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో కూడా పతకాలను గెలుపొందాలని విద్యార్థినీలను ఆశీర్వదించారు.

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీలో గ్రంథాలయంపై అవగాహన కార్యక్రమం

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 25 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డా.ప్రభాకర్‌రాజు అధ్యక్షతన గ్రంథాల యా లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌర వ అతిథులుగా కాలేజీ ప్రసిడెంట్ పివి.రమణారెడ్డి సెక్రెటరీ డా.కె. నిర్మలమ్మ, ముఖ్య అతిథులుగా డా. ఎస్.లక్ష్మిలు పాల్గొన్నారు. ఈ గ్రంథాలయ అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రంథాలయంపై మంచి అవగాహన పెంచుకుని తమకు అవసరమైన సమాచారం సేకరించుకుని ఆకలింపు చేసుకోవాలని సూచించారు. తర్వాత కాలేజీ సెక్రెటరీ డా.కె. నిర్మలమ్మ మాట్లాడుతూ.. మన కాలేజీలో గ్రంథాల యంపై అవగాహన కార్య క్రమం నిర్వహించడం ఇదే ప్రథమం అని, విద్యా ర్థులు ముఖ్యంగా మూడు రకాలైన పుస్తకాలను చదవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సి.జయరాముడు, గ్రంథ్రాలయ కమిటీ సభ్యులు, మహేష్, అనిత రాజకిషోర్, గ్రంథాలయ సిబ్బంది రఘునాథరెడ్డి, భారత, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి పాటుపడాలి

- ఎంఆర్‌పిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

.క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి.

పామిడి, జనవరి 25 ప్రభాతవార్త

నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరూ ఒక గొప్ప విజన్‌తో అడుగుపెట్టి బాధ్యగ కలిగిన పౌరులుగా ఎదుగుతూ సమాజాభివృద్ధికి పాటుపడుతూనే దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనావుందని సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నందు బుధవారం ఎంఆర్‌పిఎస్ (దాసరి సువర్ణరాజు వర్గం) రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు రూపొందించిన 2023 క్యాలెండర్లను సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎస్‌బి జమేదార్ రామాంజనేయులు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, నాయకులు బండి మహేష్, సతీష్, చంద్ర, కిషోర్, రామాంజనేయులు. జి.కొట్టార సూర్యనారాయణ, కొండూరు బబ్లూ, నాగయ్య, బాష తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేయూలో రోడ్లు, భవనాల నిర్మాణానికి శ్రీకారం

ఎస్కేయూ, జనవరి 25 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బిల్డింగ్ కమిటీ సమావేశాన్ని విసి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కమిటీలో 2.31 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ రోడ్డునిర్మాణం లా భవనం దగ్గ నుంచి మొదలై విద్యుత్ ఆఫీస్, క్యాంటీన్, పూలే భవనం నుంచి కామన్ మెస్ వరకు వేయాలని నిర్ణయించారు. అదే విధంగా 40 లక్షల నిధులతో విశ్వవిద్యాలయ భవనాలకు ఎన్ఎసి కమిటీ విసిటింగ్ సందర్భంగా పెయింటింగ్స్ వేయాలని నిర్ణయించారు. 1.20 కోట్లతో బాయ్స్, గర్ల్స్ హాస్టల్‌లను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ రెక్టార్ ఆచార్య ఎ.మల్లికార్జునరెడ్డి, రిజిస్ట్రార్ ఆచారర్య ఎం.వి.లక్ష్మయ్య, ఎస్కేయూ సూపరింటెండెంట్ ఇంజినీర్ మధుసూధన్‌రెడ్డి, అనంతపురం డిస్ట్రిక్ట్ రోడ్స్ అండ్ బిల్డింగ్ సూపరింటెండెంట్ ఇంజినీర్, ఎస్కేయూ ఫైనాన్స్ ఆఫీసర్, శ్రీరాములు, ఆచార్య నాగభూషణం రాజు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర, పిఆర్ఓ డాక్టర్ కె.రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విసి రామకృష్ణారెడ్డి

04ATP25_04ATP25.qxd 25-01-2023 PM 11:13 Page 1

శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి నూతన ఆలయం ప్రారంభం

యాడికి, జనవరి 25 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో గ్రామభక్తులు, ఆల యకమిటీ, అర్చకులు కిట్టుస్వామి మంత్రోచ్చారణ నడుమ శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి నూతన ఆలయాన్ని బుధవారం ప్రారంభిం చారు. ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.

గత మూడు రోజుల నుండి ఈ ఆలయంలో పూజలు, అభిషేకాలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. కిట్టుస్వామి మంత్రోచ్చా రణలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, పారిశ్రామి కవేత్త సివి రమ ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి, తలారి నాగేష్, రషీద్, మోటు పల్లి రవి, మధు, భీమలిం గప్ప, చంద్రయ్య, బేల్దారు ధర్మ కర్త శివ, బాలరంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్ఠ చేసిన దృశ్యం

పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, గ్రామస్తులు

గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు
- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో

74వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పోలీస్‌పెరేడ్ గ్రౌండ్స్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. విభజిత అనంతపురం జిల్లాలో మొట్ట మొదటి గణతంత్ర వేడుకలు అంతే ఘనంగా నిర్వహించబోతున్నామన్నారు. 2500 నుంచి 3వేల మంది ప్రత్యక్షంగా హాజరై వేడుకలు వీక్షించవచ్చని అంచనా వేశారు. వేడుకలకు జి ల్లా ప్రజలందరిఈక సాదర ఆహ్వానం తెలిపారు. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎకో ఫ్రెండ్లీగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత వాతావరణం ఉండనుందన్నారు. బుధవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌లు పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పర్యఎక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూధన్, మున్సిపల్ కమిష నర్ భాగ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్, జిల్లా గిరిజన సంక్షమ్ర అధికారి అన్నా దొర, ఏఆర్ ఏఎస్పీ హనుమంతు, అనంతపురం తహశీల్దారు మూర్తి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

జగనన్న ఔదార్యం... విద్యార్థుల సంక్షేమం..సాయి గీత స్కూల్ ప్రతిరూపం

పుట్టపర్తి, జనవరి 25, ప్రభాతవార్త

దేశంలోనే విద్యావ్యవస్థకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు. బుధవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ సచివాలయం పరిధిలో మూడో వార్డు నందు పెద్ద బజార్ కోట వీధి గడప గడపకు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. సాధారణ పౌరులకు సైతం సెంట్రల్ బోర్డు సిలబస్ ఆంగ్ల విద్యను అందించాలన్న నెపంతో సిబిఎస్ బోర్డ్ సిలబస్‌ను ప్రవేశపెట్టాలన్నారు. దేశ విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకవచ్చే నెపంతో బైజ్యూస్ లాంటి ప్రముఖ విద్యాసంస్థలో వోడంబడిక కుదుర్చుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ ముందుకెళ్తోంది అని ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బజార్ కోట వీధులు ఇల్లు తిరు గుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రతులను అర్హులకు అందజేశారు.

సాయి గీత స్కూల్ అభినందనీయం : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయిగీత స్కూల్ విద్యా సంస్థ అభినందనీయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు. బుధవారం నాడు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డ్ రెండవ వార్డు పరిధిలో గడపగడపకు వైసిపి ప్రభు త్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తోం దని అభివర్ణించారు. గడచిన మూడున్నరే ళ్ళలో సిఎం జగన్ అందించిన సంక్షేమ పథ కాల ప్రతులను ప్రతి ఇంటికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, సిఎం జగన్‌పై తనపై ఉన్న ప్రత్యేక అభిమానం కొద్ది సాయిగీత స్కూల్ నిర్వాహకురాలు ఎద్దుల సాయిగీత స్థానిక విద్యావ్యవస్థలో అందిస్తున్న సేవలు అమో ఘమన్నారు. సుమారు 700 మంది విద్యార్థులతో కొనసాగుతున్న సాయిగీత స్కూల్ విద్యావ్యవస్థను నడిపి పేదలకు ఉచిత విద్య అర్హులకు తాత్కాలికమైన ఫీజులతో కూడిన విద్యను అందించడం అభినంద నీయ మన్నారు.

సాయిగీత స్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న ఎమల్యే దుద్దుకుంట

సాయిగీతా స్కూల్ విద్యార్థులతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నాం
- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

కారుణ్య నియామకాలు అందజేస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ పరిధిలో ఉద్యో గుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో బుధ వారం కారుణ్య నియామకం ద్వా రా నలుగురికి నియామక పత్రా లను అందించారు. గతంలో జిల్లా పరిషత్ పరిధిలో పనిచేస్తూమృతి చెందిన వారి పిల్లలకు కారుణ్య నియామకం కింద లింగరాజు, కుమారి, స్వరూప్, హర్షవర్ధన్ నాయక్‌లకు ఆఫీస్ సబార్డినేటర్లుగా నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందులో భాగంగానే వివిధ కారణాలతో మృతి చెందిన వారి పిల్లలకు ఇప్పటికే పదుల సంఖ్యలో కారుణ్య నియామకాలను అందించడంతోపాటు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను కూడా అందించడం జరిగింద న్నారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివా సులుతోపాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

నగరంలో శరవేగంగా అంతర్గత రోడ్ల అభివృద్ధి
- నగర మేయర్ మహ్మద్ వసీం

భూమి పూజ చేస్తున్న మేయర్ వసీం

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త

నగరంలో శరవేగంగా అంత ర్గత రోడ్లు అభివృద్ధి చేపడు తున్నట్లు నగర మేయర్ మహ్మ ద్ వసీం పేర్కొన్నారు. నగరం లోని 29వ డివిజన్ పరిధిలో చేపట్టనున్న సిమెంట్ రోడ్, డ్రైనే జీ పనులకు బుధవారం మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ సైఫుల్లా బేగ్‌లతో కలిసి భూమి పూజ చేశారు. త్వరితగ తిన నాణ్యతతో పనులు పూర్తి చేయించాలని అధికారులకు వారు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగరంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలు తీసుకువచ్చిన సమస్యల తక్షణ పరిష్కారం కోసం సచివాలయాలకు 20 లక్షలు వెచ్చించి నగరంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. నగరంలో సిమెంట్‌రోడ్ల ఏర్పాటుతోపాటు డ్రైనేజీలను కూడా ఏర్పాటు చేసి పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జగన్ పాలన బేషుక్‌గా ఉంది.. మరోసారి అవకాశం ఇవ్వండి - ఎమ్మెల్యే తిప్పేస్వామి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి, జనవరి 25 ప్రభాతవార్త

జగన్‌పాలన బేషుక్‌గా ఉందని మరోసారి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వా నికి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్ర మం లో భాగంగా ఇరిగేపల్లి, గొల్లహ్టి గ్రామానికి వచ్చి గడపగ డపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వాటి వల్ల చేకూరిన లబ్ది గురించి కరప త్రాలను ఇంటింటికీ ఎమ్మెల్యే పంపిణీ చేసి జగన్ పాలన గురించి వివరిస్తూ వెళ్లారు. అమ్మఒడి, చేయూత, ఆసరా, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన లాంటి సంక్షేమాలను ప్రజలకు ముఖ్యమంత్రి చేరవేస్తున్నారని, బియ్యాన్ని ఇంటి ముందుకే పంపిణీ చేయిస్తున్న ఘనత ముఖ్యమంత్రిది అన్నారు. కా వున మరోసారి తనను, ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి హేమంత్, వైఎస్ఆర్ సిపి నాయకులు కన్వీనర్ మహేంద్ర, సచివాలయ మండల కన్వీనర్ శివన్న, తహ శీల్దారు జీలాని, ఎంపిడిఓ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ లావణ్య, సీనియర్ నాయ కుడు తిప్పేస్వామి, సర్పంచులు నటరాజు, రంగయ్య, రామకృష్ణప్ప, సర్పంచు శివకుమార్, లింగరాజు, గిరి, ఎంపిటిసి సురేష్, కోఆప్షన్ సభ్యులు నషీర్, నారాణి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వజ్రాయుధంలా ఉపయోగించండి

ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా అధికారులు, మంగళకర కళాశాల విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి) ఓటు యొక్క ప్రాధాన్యతపై విద్యార్థులు తమ మనోభావాలను తెలియజేశారు. అనంతరం ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు అయ్యిందని, ఆ మరుసటి రోజు 26నే గణతంత్ర రాజ్యాంగం అవతరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జనవరి 2011 జనవరి 25 నుండి ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనేక సందర్భాలాల్లో కేవలం 40% నుండి 50%మంది ప్రజలు మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, అలా కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని నూటికి నూరు శాతం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలన్నారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని స్థాయిలలో పండుగ వాతావరణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. అనంతరం ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టి, తదుపరి పలువురు యువ ఓటర్లకు ఓటర్ ఎపిక్ కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఎన్నికల విభాగం తహశీల్దార్లు శ్రీనివాసులు, మైనుద్దీన్, మంగళకర కళాశాల కరస్పాండెంట్ సురేష్, తహశీల్దార్ నవీన్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాల రథసారథి మన ముఖ్యమంత్రి జగన్ - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జనవరి 25 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుకు ముఖ్యమంత్రి జగన్ రథసారథిగా పని చేస్తున్నారని కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం మున్సిపాలిటీలోని ఆర్ఎస్‌రోడ్డు సచివాలయ పరిధిలోని గాంధీ నగర్, మౌనికా థియేటర్ వీధి, మురాశ, మసీదు వీధ ుల లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆయనకు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయనకు పూల మాలలు వేసి మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటినీ ఎమ్మెల్యే సందర్శించి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. పలు వీధుల్లోని సమస్యలను తెలుసుకుని అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారంకాని సమస్యలను అధికారులతో చర్చించి వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రజలు తమ వార్డులో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు వేయిం చాలని అడగగా అవసరమైన చోట సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మిం చేందుకు ఎస్టిమేట్లను సిద్ధం చేయాలని ఇంజినీర్‌ను ఆదేశించారు. అలాగే పొజిషన్ సర్టిఫికెట్లు కావాలని లబ్దిదారులు కోరగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని విఆర్ఓను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతోప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న గడ ప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజలతో మమేక మయ్యేందుకు ఎంతో ఉపయో గపడుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్య క్రమం విజయవంతంగా ముం దుకు పోతోం దన్నారు. ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చిట్టచివరి లబ్దిదరుని వరకు చేర్చ డమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 1వ తేదినే పింఛన్ల లబ్దిదారులకి పిం ఛన్లు అందజేస్తు న్నామన్నారు. మున్సిపాలిటీలో వారానికి రెండు నుంచి మూడు రోజులు తాగునీటిని సరఫరా చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ పరికి నజిముస్సీసా సాధిక్, వైస్ చైర్మన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళీ, ఎస్కే వలి, కన్వీనర్ ఓం ప్రకాష్, కాశీం, ఎస్ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

గడపగపకు కార్యక్రమం సంతృప్తినిచ్చింది
- ప్రజలతో మమేకమయ్యాం.. వారి సమస్యలను తెలుసుకున్నాం - సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేశాం - ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఆరోపణలు - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

పెనుకొండ, జనవరి 25 ప్రభాతవార్త

.పజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో సంతృ ప్తిని ఇచ్చిందని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ అన్నారు. బుధ వారం పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని కోనాపురంలో గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులతో కలిసి నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వారు పొందిన లబ్దిని వివరి ంచారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. అడుగడుగునా ప్రజలు తమకు బ్రహ్మ రథం పట్టా రన్నారు. ప్రధా నంగా ప్రజలతో మమేకం అయ్యేందుకు వారి సమస్యలు తెలుసుకునేం దుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు కార్యక్రమం మాకు ఇచ్చిన మంచి అవకాశంగా ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్ల త ర్వాత కూడా ప్రజల్లోకి వెళ్లి ఇంకా ఏమి కావాలో చెప్పాలంటూ ఇంత ధైర్య ంగా వెళ్లి ప్రభుత్వాలు గతంలో ఏవి లేవన్నారు. ప్రజలకు మం చి విషయం కాబట్టి ఇంత ధైర్యంగా ఇంటిం టికీ వెళ్లి వారితో మాట్లాడు తున్నామ న్నారు. గడపగడపకు వెళ్లిన సమ యం లో ప్రజలు తమ దృష్టికి తెచ్చిన చాలా సమస్యలను వెంటనే వచ్చిన అధికారులతో మాట్లాడి అక్కడి కక్కడే పరిష్కరించామన్నారు. ఇంకా తమ దృష్టికి వచ్చిన ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సచి వాలయానికి రూ.20 లక్షలు చొప్పున కేటాయించిందన్నారు. ప్రాధాన్యత క్రమంగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వ ర్టులు, తాగునీటి పైప్‌లైన్ వంటి అనేక పనులు చేపట్టామన్నారు. ఓర్వలేక విమర్శ చేసే వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సచివాలయం సిబ్బంది ఇష్టారాజ్యం
- సమయపాలన పాటించని వైనం

హిందూపురం టౌన్, జనవరి 25 ప్రభాతవార్త

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వ్యవస్థను తీసుకొచ్చింది. అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు సచివాలయం సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు. హిం దూపురం మున్సిపాలిటీ 11వవార్డు సచివాల యం సిబ ్బంది సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మధ్యాహ్నం 1.30 నుండి 2.30 వరకు సిబ్బంది భోజన విరామ సమయం. సచివాల యంలో వుండే పది సిబ్బందిలో ఆ సమయంలో కూడా కొందరు సిబ్బంది సచివాలయంలో వుండాలి. అయితే 11వవార్డు సచివాలయంలో మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు సిబ్బంది ఒక్కరు కూడా కనిపించలేదు. భోజన విరామం పేరుతో 1 గంటకే సచివాలయం నుండి వెళుతూ తిరిగి 3 గంటలకు వస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ప్రభుత్వ సేవల కొరకు సచివాలయం వద్దకే ప్రజలు సిబ్బంది లేక వెనుతిరుగుతున్నారు. జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు బుధవారం ఆఖరి రోజు కావడంతో సచివాలయం వద్దకు వచ్చిన దరఖాస్తుదారులు సిబ్బంది లేకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. రోజు 8 గంటల పనివేళల్లో సిబ్బంది రోజు 3 గంటల విధులకు డుమ్మా కొడుతున్నారు. ఉదయం ఆలస్యంగా రావడం మధ్యాహ్నం గంటల తరబడి విరామం తీసుకుంటున్నారు. సిబ్బంది నిర్లక్ష్యంతో దరఖాస్తులకు సచివాలయాల్లో కూ డా జాప్యం జరుగుతోంది. అ ఇ విధంగా 8వ వార్డు సచి వాలయంలో కూడా ఇదేతంతు. భోజన విరామం సమయంలో సిబ్బంది ఒకరు మాత్రమే వు న్నారు. ఇదే విషయంపై మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వ రరావును వివరణ కోరగా భోజన విరామ సమయం గంటసే పు మాత్రమేనని అప్పుడు కూడా కొంత మంది సిబ్బంది వుండి తీరాలని పనివేళల్లో సచివాలయాల్లో సిబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

11వవార్డు సచివాలయం

సచివాలయంలో సిబ్బంది లేని దృశ్యం

ఏపి ప్రత్యేక హోదా సాధించి తీరాలి
- విద్యార్థి యువజన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, జనవరి 25 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన, విభజన హామీల అమలు యువత విద్యార్థుల భవిష్యత్తు కోసమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై బస్సు యాత్ర ప్రారంభించిన యువజన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థినీ విద్యార్థులతో బహిరంగ సభ నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రా ష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్, సిపిఎం రాష్ట్ర నాయకుడు ఓబులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు సీతారామరాజు మేనల్లుడు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువజన విద్యార్థి సంఘాలు, ప్రత్యేక హోదా సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు య ాత్ర విజయవంతం కావాలని రామకృష్ణ ఆకాంక్షించారు. యువత విజృంభణకు కేంద్రం దద్దరిల్లాలని విద్యార్థుల్లో జోష్ నింపారు. తమ భవిష్యత్ కోసం యువత విద్యార్థులు రోడ్డెక్కిన ఘటన కేంద్రానికి తెలియజేయాలన్నారు. యువజన విద్యార్థి సంఘాల పోరాటానికి కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు జాన్సన్‌బాబు, శివాండ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు లెనిన్‌బాబు, రాజేంద్ర, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, ప్రొఫెసర్ సదాశివానందరెడ్డి, సీపీఎం నాయ కుడు రామిరెడ్డి, పిడిఎస్‌యు నాయకుడు రాజశేఖర్, ఆయా పార్టీల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఐక్యత చాటుతున్న దృశ్యం